
# అయిదు రూపాయలు



జీవితం ఒక గతుకుల రోడ్డుపై కారు ప్రయాణం లాంటిది. ఎన్నో కుదుపులు. వాటన్నిటినీ తట్టుకోవటం ఎలాగో పరిస్థితులే నేర్పుతాయి. ఎన్నో విచిత్ర సంఘటనలు జరుగుతాయి. అంతా అయిపోయిన తరువాత ఇలా జరిగిందేమిటని ఆశ్చర్యపోతాము. ఆ సంఘటనలు ఒక రచయిత్రి కావ్యంలోంచి కల్పనలకన్నా రమణీయాలు; అనిపిస్తాయి.

సోమిదేవమ్మ పెళ్ళిళ్ళు చేసి ఇంట్లో అడుగు పెట్టిన దశరథరామయ్యగారికి కన్నులపండుగ అయింది. ఇంట్లో వాకిట్లోనే కూర్చుని వండంటే పాపాయిని ఎత్తుకుని జానకితో మాట్లాడుతోంది సుజాత. సుజాత, "అదిగో తాతయ్యొచ్చేశారు చూస్తారు!

## పావాలలో ఆనెలు

పావాలలో ఆనెలు, కండలు పెరిగి, (పళ్ళు పాలుకు పోయి హృదయము సేతపై దెబ్బలేక రాళ్ళు తొలగిన (తుళ్ళిపడువారు పైపూతగా వాడినచో (పేళ్ళతో వచ్చే మాయంగోయుగల సంజీవి వెల పోస్టు ఖర్చులతో రు. 5—50 న. పై.

కాకోప్రకము వి తమటమాటలాదిరు.1—50

తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4—50

తెలుగు ఆంగ్ల భాషాబోధిని రు.5—00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో

3. మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1



## ఇంకా పొడుగు ఎదగండి!

మా నూతన వ్యాయామాలు ఆహార నియమాల క్రమం అనుసరించి ఇరోధిత పైన. ఆరోగ్యం కూడా చేకూర్చుకోండి. స్త్రీ పురుషుల ఉభయులకూ అనుకూలమైనవి. వివరములు ఉచితంగా పొందవచ్చును.



TOTAL HEALTH
Azad Market (A.P.V.)
Delhi-6.



## ఒయాసిస్ స్కూలు - హైదరాబాద్-8

ఒక గురుకుల / సహ విద్యాపాఠశాల (Residential Co-Educational School) హైదరాబాద్ పరిసరాలలో 1966 జనవరిలో తెరువబడుతున్నది. 6—9 సంవత్సరాల మధ్య వయస్సు బాలబాలికలు చేర్చుకొనబడెదరు. బోధనాభాష ఇంగ్లీషు. నిర్ణీత బోధనా విషయాలలో నృత్యం, సంగీతం, కళలు, వృత్తిపనులు (DANCE, Music, Art & Craft) ఉన్నవి. పిల్లలకు పాఠశాల విడుచుస్థాయి (school leaving stage) వరకు శిక్షణ గరుపబడును. విద్యాభ్యాసం సుందర, ప్రశాంత వాతావరణంలో ఆధునిక, లౌకిక పద్ధతుల మీద జరుపబడును. అనుభవజ్ఞులైన సిబ్బంది ఇన్‌ఛార్జిగ ఉందురు. ప్రాస్పెక్టసు కొరకు దయచేసి వ్రాయండి.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్.

ఒయాసిస్ స్కూల్, సాదిక్ బాగ్, టోలీ చౌక్, హైదరాబాద్—8. ఆంధ్ర



హన్ రిన్

ఓమం కర్పూరం

*** అజీర్ణమునకు అమోఘమైనది

*** స్త్రీల ఆరోగ్యమునకు మేలైనది

తయారు చేసినవారు:

లిటిల్స్ ఓరియంటల్ బామ్

అండ్ ఫార్మసుటికల్స్ లిమిటెడ్,

మద్రాసు-2.


# అయిదు రూపాయలు

"ఏమిటి, మాస్టారూ, అంతా కులాసాయేనా?" అంటూ కుశల ప్రశ్నలు వేసింది. ఆమె అడిగిన ప్రశ్నలన్నిటికీ జవాబులు ఇచ్చి సుజాత యోగక్షేమాలడిగి, ఆమె భర్త గారి ఆరోగ్యం ఉద్యోగ వివరాలూ ఎన్నైరా వివరాలన్నీ తెలుసుకున్నారు దశరథ రామయ్యగారు.

దశరథ రామయ్యగారి ప్రియ శిష్యురాలు సుజాత. ఆమె చిన్నప్పుడు ఎర్రగా, బొద్దుగా ఉండేది. అన్ని సబ్జెక్టుల్లోనూ మంచి మార్కులు తెస్తూ మాస్టారికి అత్యంత ప్రీతిపాత్రురాలయింది. సుజాతకు మాస్టారంటే ఎంతో గౌరవం. అప్పుడప్పుడు మాస్టారి ఇంటికి వచ్చిపోతూ జానకిని పలాట్లాడించి పోతూండేది. సుజాత వచ్చిన రోజు తనకు పండుగ.

ఆరోజు బాగా జ్ఞాపకం ఉంది తనకు. సుజాత తన ఇంటికి వచ్చి ఏడుస్తూ చెప్పింది. "చూడండి, మాస్టారూ! నన్ను చదివించడం నిలిపెయ్యాలని నాన్నారి పట్టుదల. నాకిక చదువు చాలుట! ఏదో ఒక పెళ్లి సంబంధం కుదిర్చారు. మాఘమాసంలో పెళ్లిట! మాస్టారూ! మీరైనా మా నాన్నారికి చెప్పండి నాకు చదువుకోవాలని ఉందని. నేను చెబితే నన్ను గదమాయించేశారు" అంటూ జాలిగా చూస్తున్న సుజాతను తాను ఎలా ఓదార్చగలడు? నెమ్మదిగా అన్నాడు: "అమ్మా, పెద్దలు ఎప్పుడూ మన మంచికోసమే ఏది చేసినా! ఇన్నాళ్ళూ కలిసి మెలిసి తిరిగిన స్నేహితులూ, ఆటలాడిన పరిసరాలూ, వీటిని మరిచిపోవలసి వస్తుందనే ఆవేదనే నీది. కాని. . . కాని ఇది ఏనాటికైనా తప్పదమ్మా. మీ నాన్నగారి మాట విని లక్షణంగా పెళ్లి చేసుకో. అంతకన్నా నేనేం చెప్పగలను?" అది విన్న సుజాత తనవైపు అయోమయంగా చూస్తూ వెళ్లిపోయింది.

ఆ సుజాతే నేడు తన ఇంటికి వచ్చింది. చేతుల్లో గుమ్మడి పండులాంటి ముద్దులొలికే పాపాయి! కులాసాగా నవ్వుతూ, అందర్నీ నవ్విస్తూ చలాకీగా తిరిగే సుజాత అత్తవారింటికి వెళ్లినరోజున తన మనస్సే శూన్యమయింది. సుజాతను తన బిడ్డ రామలక్ష్మికన్నా ఎక్కువగా ప్రేమిస్తాడు తను.

జీవితం ఎప్పుడూ సిమెంటు రోడ్డుపై, రోల్సు రాయిస్‌లా సాఫీగా సాగదు. మధ్యలో ఎన్నో అడ్డంకులు, అప్పుడప్పుడు అతి ప్రమాదమయిన విషాదాలు కూడా జరగవచ్చును. కాని ఇది జీవితం. ఎన్ని దెబ్బలు తిన్నా మనిషి అవి గడిచిన తరవాత దాన్ని ఒక పీడకలలా మరిచిపోతాడు.

సుజాత "వెళ్లివస్తా" నని లేచింది. దశరథరామయ్యకు కర్తవ్యం వెన్ను తరిమింది. "సుజాతా! కూర్చో. ఇప్పుడే వస్తా!" అని వంటింట్లోకి తమలపాకుల్లో పోకలు ఉంచుతూన్న జానకి వద్దకు వెళ్లాడు. తనకు తెలుసు, అది ఇరవై ఎనిమిదవ తారీఖని. తన చేతిలో ఓ దమ్మిడీకూడా లేదు. జానకి దగ్గిర కూడా ఉండదు. అయినా అడిగిచూద్దామనుకున్నాడు. నసుగుతూ నసుగుతూ, "ఇలా చూడు, జానకీ! సుజాత రాక రాక వచ్చింది. ఒక రవికెల గుడ్డ అయినా ఇద్దాం! ఓ అయిదు రూపాయలున్నాయా?" అన్నాడు. భర్త

ప్రేమించగలశక్తి—అరుదే అయినా—సహజంగా అలవడుతుంది. ప్రేమించినవారి కోసం అవసరమైతే ప్రాణమైనా అర్పించగల త్యాగశక్తికూడా ఉంటుంది. కాని ఒక్క పైసాకూడా ఇవ్వలేని దౌర్భాగ్యం కూడా అక్కడే ఉంటుంది, అదేమి చిత్రమో!

పరిస్థితి అర్థమై జానకికి బాధ కలిగింది. తన దగ్గరే డబ్బు అడగడానికి సంశయిస్తున్నాడు తన భర్త. ఆయనకు మాత్రం తెలియదా, తన దగ్గర ఎలా ఉంటుంది? "లేదండీ! ఓ కానీకూడా లేదు. నాకూ బాధగానే ఉంది. మనకు రామలక్ష్మి ఎక్కువేమిటి? సుజాత తక్కువేమిటి? నాదగ్గిర ఉంటే ఇవ్వనా?" బాధగా జవాబు ఇచ్చింది జానకి.

"సరే! సరే! అహ . . . అదికాదు. ఉందేమోనని అడిగా! సర్లే! ఏమనుకోకు" అంటూ బయటికి వచ్చి, "అమ్మా! సుజాత! అలా బయటికి వెళ్లి వస్తా. ఇంట్లోనే ఉండమ్మా. ఇప్పుడే వస్తా" అని కండువా భుజంపైన వేసుకుని అప్పుకోసం బయలుదేరాడు దశరథరామయ్య.

అప్పు మనం అనుకున్నట్టే జరగదు. అలా జరిగితే సమస్యే లేదు. నూటికి కోటికి అలాంటి అదృష్ట జాతకుడు, అనుకున్నదల్లా జరిగేవాడు, ఒక్కడు ఉండడం కూడా అరుదే! ఒక్కొక్కప్పుడు కర్రే పామై కరుస్తుందంటారు. విధి దశరథరామయ్యపట్ల అలాగే చేసింది. లేకుంటే అంతటి ప్రాణస్నేహితుడు అను కున్న గోపాలం కూడా తాను ఒక అయిదు—అయిదు ఉంటే అయిదే రూపాయలు కూడా లేవనాలా?

"సారీ! బ్రదర్. ఇప్పటికి క్షమించు. ఇప్పుడు డబ్బు అంతా మా ఆవిడ చేతుల్లోనే ఉంది. ఆవిడే అజమాయిషీ. వివరాలు చెప్పకుండా కానీ అయినా తెచ్చే వీల్లేదు. నీకు తెలియంది ఏముంది చెప్పు? నాదగ్గరేమో ఒక్క కానీకూడా లేదు. ఏనాడూ అడగని వాడివి ఈవేళ నోరు తెరిచి అడుగుతున్నా లేదనడానికి నాకెంతో బాధగా ఉంది. ఏమీ అనుకోకు. అయితే.... ఆగు! మా ఆవిణ్ణి అడిగి తెస్తా! నాకు ఇవ్వక పోయినా నీపేరు చెబితే తప్పక ఇస్తుంది" అంటూ లోపలికి పోబోయిన గోపాలాన్ని ఆపు జేశాడు. "వద్దు లేవోయ్, గోపాలం. ఏమంత అర్జెంటు లేదులే! నీ దగ్గర ఉందేమోనని అడిగా. అంతే. పర్లేదు. పర్వాలేదు" అంటూ వెనుదిరిగాడు దశరథరామయ్య.

పాడు అభిమానం! ఎప్పుడు పని జరిగేలా కని పిస్తుందో అప్పుడే అభిమానం అడ్డు వస్తుంది.

తనకు అప్పుపెట్టే షాపువాడి దగ్గరికి వెళ్లాడు దశరథరామయ్య. కొట్లో మామూలుగా ఉండేవాడు కాక, వాడి కొడుకు కూర్చున్నాడు. అతన్ని అడగడానికి సిగ్గనిపించింది దశరథరామయ్యకు. అయినా "అబ్బాయ్! మీ నాన్న లేడా?" అన్నాడు. "లేదు, మాస్టారూ! ఇప్పుడే ఇంటికి వెళ్లారు. భోజనం చేసి వస్తారు.

**నాగభూషణ్**

కూర్చోండి, మాస్టారూ. ఏమిటి కావాలి" అన్నాడు షాపువాడి కొడుకు. అడగడానికి మనస్సు ఒప్పక కాస్సేపు అటూ ఇటూ తచ్చాడి, "చూడు అబ్బాయ్! అహా! ఏం లేదూ. కొద్దిగా డబ్బుతో పనుండి, ఇస్తాడేమోనని వచ్చా. అహా! ఎంతో కాదు. అయిదు రూపాయలే! సాయంత్రం ఇచ్చేస్తా" అంటూన్న అతడి మాటలను మధ్యలోనే ఆపుచేశాడు షాపువాడి కొడుకు. "అలాగే కానీ, మాస్టారూ! మా నాన్నారు ఓ అరగంటలో వస్తారు. కూర్చోండి" అంటూ కుర్చీ చూపుతున్న అతనితో "అలాగే! అలాగే! వస్తా. మళ్లీ వస్తా" అంటూ బయలుదేరాడు దశరథరామయ్య.

తన దురదృష్టం కాకపోతే ఎక్కడా అప్పు దొర క్కుండా పోవాలా? అంతలో అపద్బాంధవుడులా జ్ఞాపకం వచ్చాడు చిల్లరకొట్టు తిరుపతి.

"తిరుపతీ! చూడు! ఓ అయిదు రూపాయలుంటే ఇవ్వగలవా? అవసరంగా కావాలి. మళ్లీ సాయంత్రం ఇచ్చేస్తా" అంటూన్న దశరథరామయ్యకు జవాబుగా కొన్ని ఖాళీ సీసాలు చూపించాడు తిరుపతి—"లేదు, మాస్టారూ. ఓ రెండు రూపాయలు కూడా లేవు. ఎప్పటి కప్పుడు డబ్బు జమ కాగానే వెళ్లి సరుకు తెచ్చే వాణ్ణి. చూడండి, మాస్టారూ. పిప్పరమెంట్లు అయి పోయాయి. బిస్కెట్లు అయిపోయాయి. బీడీలు సున్నానే నిండుకున్నాయి. తెద్దామంటే ఓ పయా సైసాలేదు. ఉంటే మీకివ్వనా, మాస్టారూ? మీకిస్తే ఎక్కడికి పోతుంది?" అంటూ.


దశరథరామయ్యకు లోకంలో ఎవ్వరూ నమ్మదగిన వాళ్లలా కనిపించడం లేదు. అంతా తియ్యటి మాటలతో మసిపూసి మారేడుకాయ... సుండిచెయ్యి చూపే వాళ్లే. సమయం చూసి నామం పెట్టేవాళ్లే. ఒక్కడైనా అయిదు రూపాయలు అప్పుగానైనా ఇవ్వగలిగిన స్థితిలో లేడు.

భార్యకు తెలియకుండా హోటల్ బిల్లే సుమారు పది హేను రూపాయలు చెల్లించే గోపాలం, వేలపై వ్యాపారం చేసే షాపువాడూ, వడ్డీకి వేల డబ్బు తిప్పే తిరుపతి, ఎవడి దగ్గరా అయిదు రూపాయలు లేవు. ఏమిటి దౌర్భాగ్యాలు! తన అక్రోశానికి తనే నవ్వుకున్నాడు దశరథరామయ్య.

ఇక ఉన్నవాడు ఒక్కడే ఒక్కడు. తన ప్రియ స్నేహితుడు, ప్రాణేశ్వరరావు. వాడు ఒక్కడే ఇస్తే తనకు వందయినా ఇవ్వగలవాడు. తలుపు మూసి ఉంది. తలుపుపై మెల్లిగా చప్పుడు చేశాడు. "ఎవరు?" అంటూ వినిపించింది ప్రాణేశ్వరరావు గొంతు. ఉబ్బి తబ్బిబ్బైపోయాడు దశరథరామయ్య. ఇక తనకు అయిదు వందలయినా దొరుకుతాయి. కానీకి గతిలేని వాడి ఇంటికి లక్ష్మీదేవి వస్తే ఎంత ఆనందం అవు తుందో అంత ఆనందపడ్డాడు దశరథరామయ్య.

చంద్రుడి కోసం చకోరంలాగా ఎదురు చూస్తూన్న దశరథరామయ్యకు తలుపు తెరిచిన సుశీలను చూడగానే నిప్పుమీద నీళ్లు చల్లినట్లుగా ఉత్సాహం అంతా నశించింది. "అమ్మా! ప్రాణుడున్నాడా" అన్న దశరథ రామయ్యకు జవాబుగా ప్రాణేశ్వరరావు గొంతు విని పించింది—"రావోయ్! దశరథరామయ్యా! ఇప్పుడే భోజనానికి కూర్చున్నా. ఏమిటి విశేషాలు? రా. . . . కూర్చో!" అంటూ. దశరథరామయ్య అంత ఉత్సాహమూ చప్పున చల్లారింది. తను ఇక్కడ అరగంట కూర్చుంటే అక్కడ సుజాత కాచుకుని ఉంటుందా? వీల్లేదు. తను వెళ్లాలి. బయలుదేరాడు దశరథ రామయ్య—"ఫర్వాలేదులేవోయ్! భోజనంచెయ్! తరవాత వస్తాలే" అంటూ కాళ్లు ఈడుస్తూ ఇంటి దోవ పట్టాడు.

ఇక ఎక్కడికి పోతాడు దశరథరామయ్య? ఇంటికి పోవడానికి ముఖం చెల్లలేదు. అయినా తప్పదు. కాస్సేపు అటూ ఇటూ ఇంటిముందు తచ్చాడి చేతులు పిసుక్కు న్నాడు. తప్పనిసరిగా ఇంట్లోకి వెళ్లాడు, పసిపాపను ఎత్తుకున్న జానకితో మాట్లాడుతూ ఉంది సుజాత. మాస్టారి రాకను చూచిన సుజాత వెళ్లి వస్తానని లేచింది. జానకి బాబును సుజాతకు అందించి తాంబూలం తెచ్చి ఇవ్వడం కోసం లోపలికి వెళ్లింది. దశరథరామయ్య కళ్లలో నీరు తిరిగింది. పసుపు కుంకుమలు తీసుకున్న సుజాత మాస్టారి పాదాలకు నమస్కరించింది. నీళ్లు



ముఖాముఖీ

చిత్రం—ఎ. బాబూరావు (విజయనగరం-1)

నిండిన కళ్లతో "అమ్మా! సుజాతా. తండ్రిలాంటివాణ్ణి. నీకు కనీసం ఓ రవికెల గుడ్డ అయినా ఇవ్వలేకపోయి నందుకు క్షమించు. నిర్భాగ్యుణ్ణి తల్లీ! నీకు నేనేమీ ఇవ్వలేను. ఇవ్వగలిగింది ఏమన్నా ఉంటే ఆ విద్యాధనాన్ని ముందుగానే ఇచ్చేశాను. నాదగ్గిర ఇప్పుడేం లేదు తల్లీ. నీకు నే నివ్వగలిగినవి ఆశీర్వాదాలే తల్లీ! పసుపు కుంకుము లతో వెయ్యేళ్లు వర్ధిల్లు!" అంటూన్న దశరథరామయ్య గొంతు గద్గదమయింది. కన్నీళ్లు బొట బొట జారి పడ్డాయి. జానకి నిశ్శబ్దంగా కన్నీళ్లు తుడుచుకుంది.

సుజాత పసిపాప బేలతనాన్ని చూచి నవ్వే తల్లిలా నవ్వింది. "మాస్టారూ, నాకేమీ అవసరం లేదు. ఇప్పుడు మిమ్మల్ని ఇంతగా కష్టపెట్టానే అన్న బాధ కలుగుతూంది. మాస్టారూ! మీ దీవనే ఓ వెయ్యివరాల పెట్టు. మీ ఆశీస్సులే మాకు పదివేలు!" అంటూన్న సుజాత మాటలు స్థాణువై ఉన్న దశరథరామయ్యగారి చెవిని చేరాయో లేదో చెప్పడం కష్టం! ★